JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I గురువారం 16-04-2026
Medchal - Malkajgiri I Thursday 16-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 319
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 319 I Pages : 8 I ₹: 5



## గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు

- ఆషాఢం సేల్ లెక్క అడ్డగోలు హామీలు ఇచ్చుకుంటూ పోయారు.. కేటీఆర్


జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ జిల్లా, పీర్జాదిగూడలో పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరే కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడూ పీర్జాదిగూడ నాయకులకు అభినందనలు. లోక్ సభ, శాసనసభ సీట్ల పెంపుపై కేంద్ర ప్రభుత్వం చెప్పింది ఒక్కటి, చేసేది ఒక్కటి. డీలిమిటేషన్ పేరుతో బీజేపీ మరో కొత్త కుట్రకు తెరలేపుతోంది. మహిళలకు మేము స్థానికంగా ఉన్న మార్కెట్ కమిటీలలో 50శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. మహిళా రిజర్వేషన్ గురించి మేము శాసనసభలో కూడా తీర్మానం చేశాం. డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదని అన్నారు. ఇవాళ దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ లో అన్యాయం జరిగితే.. కేసీఆర్ అధ్యర్యంలో పోరాటం చేస్తాం. కేసీఆర్ స్వయంగా నాయకత్వం వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోనే ఉన్నది. అయినా దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మన బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర యేండ్ల కాలం అయింది. ఎన్నికల ముందు అడ్డగోలుగా అనేక హామీలు ఇచ్చారు.

...మిగతాది 2 లో

## వివాదాల మంగ్లీ

- డబ్బులు ఇచ్చినవారు తిరిగి ఇవ్వాలని కోరితే దౌర్జన్యానికి దిగుతున్నారట




జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 15 :

కొంతమందికి ఫేమ్ వచ్చిన తర్వాత దానిని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. మరికొందరేమో అడ్డగోలుగా అడుగులు వేసి పరువు తీసుకుంటారు. ఈ జాబితాలో సింగర్ మంగ్లీ ముందు వరుసలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఆమె పేరు మార్మోగినట్టు మరో సెలబ్రిటీ పేరు మారుమోగలేదంటే ఆమె ఎన్ని వివాదాలలో చిక్కుకుందో అర్థం చేసుకోవచ్చు. ఆ మధ్య తన పుట్టినరోజు పార్టీ జరిగినప్పుడు మాదక ద్రవ్యాలు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎస్ఓటి

...మిగతాది 2 లో

“గ్లెసిల్ పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఏంటట.. అంటూ వ్యాపారులు హెచ్‌టీబీటీ అని పిలిచే ఈ పత్తి విత్తనాలను మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. అంతేకాదు ఈ సీజన్‌లో ఈ విత్తనాల వాడకం 30 శాతం వరకు పెరిగింది!



# రైతులను ముంచేస్తున్న నకిలీ విత్తనాలు

- నిషేధిత విత్తనాలు ప్రధానంగా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి
- భవిష్యత్తులో పంటలు పండని ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణుల హెచ్చరిక

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 15 :

రైతన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ విత్తన వ్యాపారులు మళ్లీ పడగ విప్పుతున్నారు. ప్రభుత్వం కఠినంగా నిషేధించిన హెచ్‌టీబీటీ లేదా 'గ్లైసిల్' పత్తి విత్తనాలు మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముడవుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సీజన్‌లో వీటి వాడకం దాదాపు 25 నుంచి 30 శాతం వరకు పెరిగినట్లు వ్యవసాయ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. నిషేధిత విత్తనాలు ప్రధానంగా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల మీదుగా భారీగా గ్లైసిల్ విత్తనాలు రాష్ట్రంలోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఈ విత్తనాల రవాణా యథేచ్ఛగా సాగుతున్నది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు ప్రాంతం నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోకి కూడా అక్రమంగా విత్తనాలు చేరుతున్నాయి. అధికారుల దాడుల్లో కొంతమేర విత్తనా లు పట్టుబడుతున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో విక్రయాలు మాత్రం ఆగడం లేదని సమాచారం. గ్లైసిల్ పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఏంటట.. అంటూ వ్యాపారులు హెచ్‌టీబీటీ అని పిలిచే ఈ పత్తి విత్తనాలను మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. అంతేకాదు ఈ సీజన్‌లో ఈ విత్తనాల వాడకం 30 శాతం వరకు పెరిగింది! మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల నుంచి రాష్ట్రంలోకి భారీగా గ్లైసిల్ పత్తి విత్తనాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి. గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కారణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీనితో భూమి నిస్సారంగా మారుతున్నది. భవిష్యత్తులో పంటలు పండక భూములన్నీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

...మిగతాది 2 లో

## పార్టీ నుంచి లాడ్జి వరకు ఏమైంది?

- యువతి అనుమానాస్పద మృతి



జయభేరి, విశాఖపట్నం :

విశాఖపట్నం సాగర్‌నగర్‌లో ఓ యువతి అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతోంది. లాడ్జిలో యువతి మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలిని శాంతి కుమారిగా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. శాంతికుమారి తన స్నేహితులతో కలిసి ఓ పార్టీకి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే ఆ పార్టీ ఎక్కడ జరిగింది? అక్కడి నుంచి ఆమె లాడ్జికి ఎలా చేరుకుంది? అనే అంశాలు ఇప్పటికీ స్పష్టంగా లేవు. పార్టీ అనంతరం లాడ్జికి ఎందుకు వెళ్లింది? ఎవరి వెంట వెళ్లింది? అన్న ప్రశ్నలు ఈ కేసులో కీలకంగా మారాయి.

...మిగతాది 2 లో



## కాంగ్రెస్ నేతలకు పదవుల జాతర

- నామినేటెడ్ పోస్టుల భర్తీకి సన్నాహాలు పూర్తి
- రేవంత్ నివాసంలో మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్‌లతో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం
- అసంతృప్తి స్వరాలపై ఆరా తీసిన మీనాక్షి
- రెండు రోజుల్లో పదవుల జాబితా

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గత కొద్దిరోజులుగా నెలకొన్న అంతర్గత పరిణామాలు, పాలనాపరమైన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం తన నివాసంలో అత్యంత కీలకమైన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ భేటీలో పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయం, నామినేటెడ్ పదవుల భర్తీపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం.

**నామినేటెడ్ పోస్టుల కోసం డిమాండ్లు**

ఈ భేటీలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న అంశం నామినేటెడ్ పదవుల భర్తీ. గత కొంతకాలంగా పార్టీ కోసం కష్టపడిన సీనియర్

...మిగతాది 2 లో

## జలధార యాక్షన్ ప్లాన్ సిద్ధం



- ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం
- వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యం

జయభేరి, అనంతపురం. ఏప్రిల్ 15 :

రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం

...మిగతాది 2 లో

## ప్రజాప్రభుత్వంలో మా ప్రతి అడుగు ప్రజల కోసమే

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ సంకల్పానికి ప్రత్యక్ష సాక్ష్యం




జయభేరి, ఖమ్మం :

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద, రాందాసు నాయక్, జిల్లా కలెక్టర్

...మిగతాది 2 లో

## తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు

- రిజర్వేషన్లు ఇవే-ఈ సీట్ల కుదింపు..!!



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీలిమిటేషన్ అమలుకు సిద్ధమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్ధమైంది. దీంతో కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది. కేంద్రం 2029 ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## రైతులను ముంచేస్తున్న నకిలీ విత్తనాలు

ఇక, మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి కొంతమంది తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. ప్రారంభంలో కలుపు నివారణ ఖర్చు తగ్గుతుందని రైతులు భావించినప్పటికీ, మూ డేండ్ల తర్వాత భూమి నిస్సారంగా మారడంతో ఖర్చు ఎకరాకు రూ. 10,000 నుంచి రూ.15,000 వరకు పెరుగుతున్నది. గ్లైఫోసేట్ వంటి ఘాటైన రసాయనాల వల్ల నేలలోని మేలు చేసే సూక్ష్మజీవులు నశించి భూమి నిస్సారంగా మారుతుంది.

భవిష్యత్తులో పంటలు పండని ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పంటలపై స్ప్రే చేసే కలుపు సంహారక మందుల వల్ల గాలి కాలుష్యం పెరిగి, వాటిని పీల్చే రైతులు, కార్మికుల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని చెబుతున్నారు. చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

అనుమతి లేని విత్తనాలను అమ్మడం, వాడటం చట్టప్రకారం నేరం. పట్టుబడితే జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందిఇప్పటికైనా మన నేలను కాపాడుకోవడం ప్రభుత్వంతోపాటు మనందరి బాధ్య త. భూదేవిని రక్షించాలంటే అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్లైసిల్ విత్తనాల మూలాలను అణచివేయాలి.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు కూడా తక్షణ లాభాల కంటే నేల ఆరోగ్యాన్ని ముఖ్యంగా భావించాలి. వ్యవసాయశాఖ సమన్వయంతో సరిహద్దుల వద్ద నిఘా పెంచి, గ్రామాల్లో గ్లైసిల్ వాడకం వల్ల కలిగే నష్టాలపై విస్తృ త అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కారణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పు ఈ విత్తనాలకు వాడే రసాయనాలు, పంటపై పిచికారీ చేసే మందుల వల్ల వ్యవసాయ కార్మికుల్లో శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులు 20 శాతంపైగా ఎక్కువగా నమోదవుతున్నాయని ప్రాథమిక అధ్యయనాలు చెబుతున్నాయి.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కేసులేగ్లైసిల్ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ వంటి నిషేధిత గడ్డి మందులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుంది. అవి మనుషుల ఆరో గ్యానికి కూడా ప్రమాదకరం. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే నాణ్య మైన పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి. నిషేధిత విత్తనాలు వాడితే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మేము తనిఖీలు నిర్వహిస్తున్నాం అని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ, అవి చిన్నపాటి వ్యాపారులకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ దందా వెనుక ఉన్న అసలైన పెద్దలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో గ్లైసిల్ పత్తి సాగవుతున్నట్టు అంచనా ఉన్నా, చర్యలు మాత్రం నామ మాత్రంగానే ఉన్నాయని రైతులు అంటున్నారు.నాణ్యమైన విత్తనాలు వేసుకున్న రైతులు సకాలంలో పత్తి పంటను కోయగా, గ్లైసిల్ విత్తనాలు వాడిన రైతుల పంట మాత్రమే ఆలస్యంగా చేతికి వచ్చిందని చెబుతున్నారు. దీంతోపాటు మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నట్టు తెలిసింది.

## గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు

పెద్ద పెద్ద మాటలు చెప్పి అడ్డం పొడుగు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. మీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మలేదు. ఒక్క సీటు కూడా వాళ్ళకు ఇవ్వలేదు. గ్రామాల్లో అమాయక ప్రజలు నమ్మి మోసపోయారు. అత్తకు రూ. 4000, కోడలికు రూ. 2500 ఇస్తాం అన్నారు. ఆషాఢం సేల్ లెక్క అడ్డగోలు హామీలు ఇచ్చుకుంటూ పోయారు. రేవంత్ మీరు ఇస్తామన్న స్కూటీలు ఎక్కడ? మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఎక్కడని అడిగితే.. ఎంత కండలు తిరిగిన పహిల్వాన్ అయినా మూడు నెలల్లో పిల్లలు పుట్టించరు కదా అంటాడు.

అయ్యా ముఖ్యమంత్రి మూడు నెలలు కాలేదు.. 30 నెలలు అయింది. మరి ముప్పై నెలలు అయినా పుట్టకపోతే ఏం అంటారు? ఆడపిల్ల పుడితే 13వేలు, మగ పిలగాడు పుడితే 12వేలు ఇచ్చి తల్లి బిడ్డను ఇంటి దగ్గర దించి వచ్చేలా అనాడు మన కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారు. ఇవాళ రేవంత్ వచ్చి రెండున్నర యేండ్లు అయింది. అనేక కార్యక్రమాలు రద్దయ్యాయి. హైదరాబాద్ లో ఎవరైనా సంతోషంగా ఉన్నారంటే ఇద్దరే ఇద్దరు సంతోషంగా ఉన్నారు. ఒక్కరు దొంగలు, మరొక్కరు దోమలు. హైదరాబాద్ లో ఎక్కడబడితే అక్కడ భూములు కబ్జాలు చేస్తున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరోపక్క ముఖ్యమంత్రి దోమలబాదు, దోమలగూడ అని పెట్టమని నేను అసెంబ్లీలో చెప్పాను. కేసీఆర్ ను బద్నాం చేసి అప్పులు పాలు చేసి తప్పించుకునే ఆలోచనలో రేవంత్ ఉన్నాడు. వాళ్లు తప్పించుకునే పరిస్థితి లేదు, వాళ్ళను కచ్చితంగా నిలదీయాలని అన్నారు. ఉప్పల్ ఫ్లై ఓవర్ భూమి పుట్టినప్పటి నుండి నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్ట్. 8 ఏండ్లు అయింది. ఎక్కడ పని అక్కడే. మేము కడతాం అంటే..

లేదు లేదు మేమే కడతాం అన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మూడుకు మూడు క్లిన్ స్వీప్ చేశారు. మళ్ళీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మనమే గెలుస్తాం ఇక్కడ సెప్టెంబర్ లేదా అక్టోబరులో ఎన్నికలు అంటున్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇక్కడకు మళ్ళీ బుల్డోజర్ వస్తుంది. అందుకే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి. మొన్న జరిగిన ఎన్నికల్లో కత్తి వాడికి ఇచ్చి పోరాటం మనము చేయాలి ఎలా? అందుకే ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయండి మీకు మేము అండగా ఉంటామని చెప్పండని అన్నారు.

## జలధార యాక్షన్ ప్లాన్ సిద్ధం

ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరంపాపికొండలుభద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్ 1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరంనల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు.

రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైబ్రీడ్ మోడల్ సాధ్యమా..?



లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జిఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు

అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. 2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా, మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో, కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో, ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.

డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం..

ఇక, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు ఏర్పాటు కానున్నాయి. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. ఇక, మహబూబ్ నగర్‌నాగర్ కర్నూలును విభజించి మరో స్థానం ఏర్పాటు చేసే విధంగా కసరత్తు జరుగుతోంది. వరంగల్‌ఖమ్మంనల్గొండ జిల్లాల పరిధిలో మరో రెండు స్థానాలు రానున్నాయి. ఇక మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందనుండటంతో రాష్ట్రంలో మహిళల కు 2029 ఎన్నికల నుంచి 9 స్థానాలు కేటాయించనున్నారు. అదే విధంగా అసెంబ్లీ స్థానాల్లోనూ మహిళలకు 55 స్థానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తరువాత కేంద్రం డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. అభిప్రాయ సేకరణ తరువాత.. కేంద్రానికి ఇచ్చే నివేదిక..ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాత ఈ కొత్త నియోజకవర్గాల పైన అధికారికంగా గెజిట్ విడుదల కానుంది. దీంతో ఈ డీలిమిటేషన్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

## కాంగ్రెస్ నేతలకు పదవుల జాతర

నాయకులు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లోనే పెండింగ్‌లో ఉన్న కీలకమైన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం దెబ్బతినకుండా జాబితాను సిద్ధం చేయాలని సీఎం పార్టీ నేతలకు సూచించారు. ఇది కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అధిష్టానం భావిస్తోంది.

అసంతృప్తి స్వరాలపై ఆరా తీసిన మీనాక్షి

పార్టీలో అక్కడక్కడా వినిపిస్తున్న అసంతృప్తి స్వరాలపై కూడా మీనాక్షి నటరాజన్ ఈ సందర్భంగా ఆరా తీశారు. కొందరు సీనియర్ నేతలు ప్రభుత్వ నిర్ణయాలపై బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు, సమన్వయ లోపంపై చర్చించారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని, జిల్లాల వారీగా పార్టీ నేతలతో నిరంతరం టచ్‌లో ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడికి సీఎం సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో పార్టీ కేడర్ క్రియాశీలకంగా వ్యవహరించాలని ఈ సమావేశం నిర్ణయించింది.

గ్రేటర్ ఎన్నికలపైనా చర్చ

దీనితో పాటు, రాబోయే గ్రేటర్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసే దిశగా వ్యూహరచన చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు తీరును, లబ్ధిదారుల అభిప్రాయాలను పార్టీ యంత్రాంగం సేకరించాలని చర్చించారు. పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కేడర్ నుంచి అందుతున్న ఫీడ్‌బ్యాక్‌ను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య గ్యాప్ లేకుండా చూసేందుకు క్రమం తప్పకుండా ఇటువంటి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ఈ భేటీలో తీర్మానించారు.

రెండు రోజుల్లో పదవుల జాబితా

రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ ముక్కోణపు భేటీ తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు, పార్టీలోని అంతర్గత విభేదాలకు చెక్ పెట్టి.. రాబోయే ఎన్నికలకు క్యాడర్‌ను సమరోత్సాహంతో సిద్ధం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే లిస్ట్ సిద్ధమైందని, ఏ క్షణమైనా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు ధృవీకరిస్తున్నాయి.

## ప్రజాప్రభుత్వంలో మా ప్రతి అడుగు ప్రజల కోసమే

పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. అందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో కల్లూరులో రూ.10.50 కోట్లతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను ప్రారంభించారు. విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరుచి నిరంతర సరఫరా చేయడం కోసం నారాయణపురంలో రూ.2.75 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసారు. పెనుబల్లిలో రూ. 7.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని ప్రారంభించడంతో పాటు తుమ్మలపల్లిలో టీజీ ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతు కేంద్రానికి, రేజర్లలో 33/11 KV విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 34 కోట్లతో సత్తుపల్లిలో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేసారు. ఒకే రోజు మూడు ప్రభుత్వ ఆస్పత్రులను ప్రారంభించు కోవడం నియోజకవర్గంలో ఒక చారిత్రాత్మక ఘట్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంకు ఎక్కడ లోటు రావద్దని చిత్తశుద్ధితో పనిచేస్తోంది. గత ప్రభుత్వం సత్తుపల్లిలో మూడు హాస్పిటల్స్ నిర్మాణం మధ్యలో వదిలేస్తే ఈ ప్రభుత్వం వాటిని పూర్తిచేసి ఈ రోజు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజాప్రభుత్వం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా ఉస్మానియా, వరంగల్ ఎంజీఎం హాస్పిటల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆసుపత్రులు వందలాది కోట్ల రూపాయలతో నిర్మిస్తూ గిరిజన, అర్బన్ ప్రాంతాల్లో అద్భుతమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. సిబ్బంది కొరత అనేది ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉండొద్దని, మెరుగైన వైద్యం కోసం సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పార్టీ నుంచి లాడ్జి వరకు

### ఏమైంది?

లాడ్జిలో అనుమానాస్పద పరిస్థితుల్లో శాంతికుమారి మృతి చెందడంతో.. ఇది సహజ మరణమా? లేక హత్యనా? అనే దానిపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, కాల్ డేటా రికార్డులు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా.. శాంతికుమారి మృతిపై ఆమె కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది హత్యేనని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ కుమార్తెను ఎవరో ఉద్దేశపూర్వకంగా హత్య చేశారని బంధువులు ఆరోపించడం కేసును మరింత సీరియస్‌గా మార్చింది. ఈ నేపథ్యంలో అరిలోవ పోలీసులు ఇప్పటికే కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పార్టీకి హాజరైన వారిని, శాంతికుమారితో చివరిగా మాట్లాడిన వ్యక్తులను గుర్తించి విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో అసలు నిజం ఏంటి? శాంతికుమారి మరణానికి కారణం ఏమిటి? అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటన విశాఖలో హాట్ టాపిక్‌గా మారింది.

## వివాదాల మంగ్లీ


పోలీసులు దాడులు కూడా చేశారు. కొన్ని శాంపిల్స్ సేకరించారు. ఆ తర్వాత మంగ్లీ ఒక సెల్ఫీ వీడియో విడుదల చేసింది. అందులో చెప్పడం జరిగింది.. తీసుకోవడం జరిగింది అనే మాటలు తప్ప.. అధికారికంగా మంగ్లీ క్లారిటీ ఇవ్వలేదు. ఇచ్చిన స్క్రిప్ట్ పాఠం లాగా చదివింది అంతే. ఈ కేసు ఇప్పటికీ విచారణలో ఉంది. దీనికంటే ముందు బావిలోనే బల్లి పలికే అనే పాట వివాదంలో చిక్కుకుంది. ఓ భాషలో పాపులర్ అయిన పాటను మక్కికి మక్కి దించారని.. చివరికి ట్యూన్స్ కూడా అవే వాడారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై మంగ్లీ స్పందించలేదు. సోషల్ మీడియాలో ఇప్పటికి ఈ పాట గురించి చర్చ జరుగుతూనే ఉంది.. ఇటీవల కాలంలో బాలీవుడ్ లో ఓ సినిమా పాట పాడిన మంగ్లీ.. తీవ్రమైన వివాదంలో చిక్కుకుంది. ఆ పాటను ఆ చిత్రం నుంచి తొలగించారు. మంగ్లీ క్షమాపణలు కూడా చెప్పింది. ఇప్పటికీ ఈ పాట సంబంధించిన కేసు జాతీయ మహిళా కమిషన్ విచారణ పరిధిలో ఉంది. ఇవన్నీ జరిగిన తర్వాత మంగ్లీ కొద్దిరోజులుగా నిశ్శబ్దంగా ఉంది. ఇప్పుడు ఆమె పేరు మళ్లీ మీడియాలో వినిపిస్తోంది. పైగా మంగ్లీ, ఆమె సోదరుడు శివ దర్శకుడు వేణు ఊడుగుల మీద పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. మైక్రో ఫైనాన్స్ పేరుతో.. అధిక వడ్డీ.. లాభాలు ఇస్తామని మంగ్లీ, శివ, వేణు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారట. ఈ నేపథ్యంలో డబ్బులు ఇచ్చినవారు తిరిగి ఇవ్వాలని కోరితే దౌర్జన్యానికి దిగుతున్నారట. అంతేకాదు ఓ న్యాయవాదిని కారుతో గుద్ధి చంపుతామని బెదిరిస్తున్నారట. దీంతో అతడు వాళ్ళ బెదిరింపులు తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించాడు. పంజాగుట్ట పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడు, దర్శకుడు వేణు మీద కేసులు నమోదు చేశారు. ఇక అప్పట్లో శ్రీకాళహస్తి గుడిలో మంగ్లీ తన ప్రైవేట్ పాట కోసం షూట్ నిర్వహించింది. దీనిపై రకరకాలుగా విమర్శలు వినిపించాయి. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంగ్లీ ఓ నామినేటెడ్ పదవిలో ఉంది. అప్పట్లో వైసిపి అధికారంలో ఉంది కాబట్టి శ్రీకాళహస్తిలో ఆమెకు పాట షూట్ చేసుకునే అవకాశం వచ్చిందని విమర్శలు వినిపించాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మంగ్లీ మీద ఎన్నో ఆరోపణలు.. ఎన్నో విమర్శలు. సెలబ్రిటీ అయిన తర్వాత వాళ్ళు ఏమైనా మానవాతీతులా.. ఈ ప్రశ్నకు మంగ్లీ కచ్చితంగా సమాధానం చెప్పాలి.

# బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం

**జయభేరి, మేడిపల్లి :**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్, వెల్లంకి శశిధర్ రెడ్డి, దొంతిరి మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒంటెరు మాధవ రెడ్డి, సోమిరెడ్డితో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.



అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం–రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల సదస్సును విజయవంతం చేసుకుందాం

**జయభేరి, హైదరాబాద్ :**




తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 18 తేదీన తార్నాకలోని మర్రి కృష్ణా రెడ్డి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల సదస్సును నిర్వహిస్తున్నాం. తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ సదస్సు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సును విజయ వంతం చెయ్యాలని ప్రతి ఉద్యమ కారునికి పిలుపు నిస్తున్నాం. ఈ సదస్సుకి ముఖ్య అతిథి గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రో ఖాసిం, ప్రో కోదండరాం, MLA లు మందుల శామ్యూల్, డా కవ్వం పల్లి సత్యనారాయణ, వెన్నెల, గద్దర్ అక్క తదితరులు హాజరు అవుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2. సంవత్సరాలు పూర్తి అయిన ఉద్యమ కారులకి ఇచ్చిన హామీల అమలు కోసం కమిటి ఏర్పాటు చేయక పోవటంతో ఉద్యమ కారులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటి కైన ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. 18 న కార్యాచరణ ను ప్రకటిస్తున్నాం. గత నెలలోనే కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం అనేక సార్లు ప్రకటించటం జరిగింది కానీ నేటి వరకు ప్రకటన రాలేదు. వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా చీమ శ్రీనివాస్, G దయానంద్, జగన్ యాదవ్, నాగజ్యోతి, మంజూష, దుగ్గని శ్యామల, శ్యామల, జోగు అంజయ్య, భాను ప్రకాష్, R.k భూపాల్, శివకుమార్, నేత కొండా స్వామి, చంద్ర శేఖర్, రాంబాబు నరసింహ, లక్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు వర్తక సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న వర్తక సంఘం గుత్తాధిపత్యాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఆలయ డిప్యూటీ ఈఓ నవీన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వర్తక సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ..గత 40 సంవత్సరాలుగా కొండపైన ఒకే వర్గానికి చెందిన వర్తక సంఘం దళారీ వ్యవహారాలు చేస్తూ భక్తులను దోపిడీ చేస్తోందని ఆరోపించారు. కొబ్బరికాయలు, బొమ్మల షాపులకు ఓపెన్ టెండర్లు నిర్వహించకుండా రాజకీయ ప్రభావంతో అధికారులను ప్రభావితం చేస్తూ యాదగిరిగుట్ట దేవస్థానానికి ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. యాదగిరిగుట్ట ఆలయ ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంటే, వర్తక సంఘానికి మాత్రం అలాంటి పరిమితులు లేవని, తాతల నుంచి కొడుకుల వరకు వారసత్వంగా షాపులు నిర్వహిస్తూ ఇతరులకు అవకాశాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కొబ్బరికాయలను వంద రూపాయిలు, వాటర్ బాటిల్ కు 40 రూపాయలకు విక్రయిస్తూ భక్తులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ కిరాయికి షాపులు తీసుకుని,వాటిని ఇతరులకు సబ్ లీజులకు ఇచ్చి ప్రతి నెలకు రూ.50 వేల వరకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి లేక వలస వెళ్తున్న పరిస్థితుల్లో,వర్తక సంఘం నాయకులు ఆలయ వనరులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

అన్ని షాపులకు ఓపెన్ టెండర్లు నిర్వహిస్తే యాదగిరిగుట్ట దేవస్థానానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వర్తక సంఘంలో నిరుపేదలు ఉంటే వారికి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. యాదగిరిగుట్ట ఆలయ అధికారులు స్పందించకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిజేపి పార్టీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్,ఆవుల సత్యం, ఆలేటి కర్ణ,సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, మిర్యాల కృష్ణ,బోడ బుచ్చిబాబు,నాయకులు సాయి,ప్రశాంత్,విజయ్, శ్రీనాథ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ అడవుల్లో భీకర ఎదురుకాల్పులు

**జయభేరి, రాయ్ పూర్ :**



జార్ఖండ్ రాష్ట్రంలోని సరంద అడవుల్లో పోలీసులు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటచేసుకున్నాయి. మావోయిస్టుపోలిట్ బ్యూరో సభ్యుడు మిస్సిర్ బెస్రా ఈ దట్టమైన అడవుల్లో తలదాచుకున్నాడనే పక్కా సమాచారంతో క్రమంలో మావోయిస్టులు, జవాన్ల మధ్య కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ చోటుచేసుకున్నాయి. గత కొద్దిరోజులుగా భద్రతా బలగాలు ఈ అటవీ ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఆపరేషన్లో భారీ సంఖ్యలో జవాన్లు పాల్గొని మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నారు.



## మోండాలో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**జయభేరి, సికింద్రాబాద్ :**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నేడు మోండా డివిజన్ లో 28 లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో హైదరాబాద్ నగరంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మోండా డివిజన్ లో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత దక్కడం సంతోషంగా ఉందని చెప్పారు.

## జెనెసిస్ పాఠశాలలో ఆరైవ్ ఆలైవ్ అవగాహనా సదస్సు



**జయభేరి, హైదరాబాద్ :**

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెనెసిస్ పాఠశాలలో ఆరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అదనపు డిసిపి సుదర్శన్ హాజరై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా బయలుదేరండి , నిదానంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండిఅనే నినాదాన్ని అదనపు డీసీపీ సుదర్శన్ గుర్తు చేశారు.హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనేది కేవలం అపోహ మాత్రమేనని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ముప్పు తెస్తుందని హెచ్చరించారు. ప్రాణం ఉంటేనే కుటుంబానికి భరోసా ఉంటుందని గుర్తు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా యువత, విద్యార్థులే బాధితులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారిలో మార్పు తెచ్చేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పోలీసులు విద్యార్థులు స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్ డైరీలో విచారణ ప్రారంభం

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ లోని మదర్ డైరీ లో రంగారెడ్డి జిల్లా డిసిఓ సుధాకర్ తనిఖీలు చేపట్టారు. పాలకవర్గం, డెయిరీ ఎమ్ డి అవినీతికి పాల్పడ్డారని వస్తున్న ఆరోపణలపై విచారణ కమిటీ వేసిన ప్రభుత్వం సుధాకర్ ను విచారణ అధికారిగా నియమించింది. ఈ రోజు నుండి 4 రోజుల పాటు పాలకమండలి, డైరీ ఎండీ నీ మరియు గత 10 సంవత్సరాలు పనిచేస్తున్న సిబ్బందిని విచారనా అధికారి సుధాకర్ దశల వారీగా విచారణ చేయనున్నారు,మధర్ డైరీ లో గత 10 సంవత్సరాలుగా పాల కొనుగోళ్లు అమ్మకాలు లావాదేవీలు ఆడిటింగ్ తదితర అంశాలపై విచారణ చేయనున్నారు. మరో మూడు రోజుల పాటు విచారణ అనంతరం ప్రభుత్వానికి పూర్తి విచారణ నివేదికని అందించనున్నట్లు అధికారి తెలిపారు.



## భక్తుల భద్రతే లక్ష్యం

- యాదగిరిగుట్టలో ఎస్పీఎఫ్ సిబ్బందికి సీపీఆర్, ఫైర్ ఫైటింగ్ శిక్షణ

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 15 :**

భక్తుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ యాదగిరిగుట్టలో ఎస్పీఎఫ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టీజీ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు బుధవారం కొండపైన ఈ శిక్షణ చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు అవసరమైన నైపుణ్యాలపై నిపుణులు సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు,ఫైర్ ఫైటింగ్ విధానాలపై వివరించారు. గుండె ఆగిన పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు కీలకమైన సీపీఆర్ పద్ధతులను ప్రాక్టికల్ గా నేర్పించారు. ప్రాథమిక చికిత్సపై కూడా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ డిప్యూటీ ఈఓ నవీన్ కుమార్,ఇన్స్ స్పెక్టర్ శేషగిరిరావు,వైద్య బృందం, అగ్నిమాపక శాఖ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్ల పోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు దక్కింది. డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న హైదరాబాద్ నగరం లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాజంలో వారువారు చేసిన పలు సేవలకు గాను ఈ అవార్డు భానుచందర్ కు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. కుండ భానుచందర్ కు దళితరత్న అవార్డ్ ఎమ్మార్పీఎస్ కళామండలి అధ్యక్షులు NY అశోక్ మాదిగ చేతుల మీదుగా ప్రధానం చేశారు. అనంతరం కుండ భానుచందర్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇందుకు సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. నాకు అవార్డు దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దళిత రత్న అవార్డు దక్కడంతో నాపై బాధ్యత మరింత పెరిగిందని దానికి అనుగుణంగా తప్పకుండా పని చేస్తానని భానుచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు NY అశోక్ మాదిగ, అంబేద్కర్ జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ మెంబర్ రాపగా అశోక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బాలకృష్ణ, బిక్షపతి, కుండ ప్రవీణ్, శివ, శివ కృష్ణ, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

- జిల్లా వ్యవసాయ అధికారి సరిత, ఏఓ వాహిని

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్15 :**

మండలలో జిల్లా వ్యవసాయ అధికారి భూక్య సరిత ఆకస్మిక పర్యటనలు చేయడం జరిగింది మండల వ్యవసాయ అధికారి పి వాహిని ఆధ్వర్యంలో పర్యటనలో భాగంగా వారు దంతాలపల్లి, పెద్ద ముప్పారం లోని ఫర్టిలైజర్ షాపుల్లో తనికీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా వారు ఎరువుల డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది డీలర్లు అందరు యూరియా ని కేవలం ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి అని నేరుగా చేయకూడదని సూచనలు చేయడం జరిగింది.ఇటీవల ప్రభుత్వ నిషేధించిన పారాక్వాట్ , గ్లయిఫోసేట్ గడ్డి మందులను డీలర్లు ఎవరూ కూడా అవిక్రయించకూడదని ఆదేశాలు జారి చేయడం జరిగింది.అదేవిధంగా రాబోయే ఖరీఫ్ సీజన్లో ప్రతి ఒక్క డీలరు అధికృత విత్తనాలను మాత్రమే విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని పాల్గొనడం జరిగింది.

## దంతాలపల్లి కౌశిక్ వైన్స్ పై టెక్నికల్ కేసు నమోదు

- ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- తొర్రూర్ ఎక్సైజ్ సీఐ అశోక్



**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్15 :**

మండల కేంద్రంలోని కౌశిక్ వైన్స్ పై సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వైన్స్ ముందు నిరసన మరియు పత్రికలో వచ్చిన కథనంపై వెంటనే స్పందించిన తొర్రూర్ ఎక్సైజ్ సీఐ అశోక్ బుధవారం కౌశిక్ వైన్స్ పై తనిఖీ నిర్వహించారు అదనపు రేట్లు అమ్మడాన్ని, పలు అంశాలపై తనిఖీ నిర్వహించి టెక్నికల్ కేసు నమోదు చేసినట్లుగా తెలియజేశారు, మరొకసారి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని లేని పక్షంలో కఠినమైన చర్యలు ఉంటాయని వైన్స్ యాజమాన్యాన్ని హెచ్చరించారు సంబంధిత మందు బ్రాండ్లు బీర్లు అక్రమంగా బెల్ట్ షాపులకు తరలించిన, అధిక రేట్లకు మద్యం విక్రయించిన, మద్యం ప్రియులకు ఇబ్బందులు కలగజేసిన ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టుకు అన్యాయం

- గత ప్రభుత్వం హయాంలో పాలమూరు-రంగారెడ్డి కల కలగానే మిగిలిపోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అదే అన్యాయం చేస్తుంది
- పాలమూరు ప్రాజెక్టుల ఉద్యమ వేదిక చైర్మన్ రాజేందర్ రెడ్డి, పాలమూరు ఉద్యమ వేదిక కన్వీనర్ రాఘవులు రాజేందర్
- షాద్ నగర్ లో పాలమూరు ఉద్యమ వేదిక మీడియా సమావేశం




**జయభేరి, షాద్ నగర్, ఏప్రిల్ 15 :**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అన్యాయం. ప్రాజెక్టును పట్టించుకోని ప్రభుత్వం. ప్రాజెక్టు ద్వారా పాలమూరు జిల్లా నీళ్లను నల్లగొండ జిల్లాకు తరలిస్తున్నారు. ప్రాజెక్టుల పట్ల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు. బీఆర్ఎస్ గతంలో అన్యాయం, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనూ ఇదే పరిస్థితి. ప్రాజెక్టుల పట్ల స్పందన లేని ప్రభుత్వంపై మరో ఉద్యమం. పాలమూరు ప్రాజెక్టును సాధించేదాకా పోరాటం కొనసాగిస్తాం. ప్రాజెక్టుల ఉద్యమ వేదిక చైర్మన్ రాజేందర్ రెడ్డి. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవులు అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రెండు రోజులుగా పాలమూరు జిల్లా ప్రాజెక్టులన్నీ తిరుగుతున్నామని, బుధవారం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం ఎంపిక చేసిన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయినట్లు నాయకులు చెబుతున్నారని, కానీ 10 శాతం కూడా ఇంకా పూర్తికాలేదని ఆరోపించారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. మరోవైపు దిండి నుంచి నీటిని నల్గొండ జిల్లాకు తరలిస్తూ పాలమూరుకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోజు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని మాట ఇచ్చిన కేసీఆర్ మాట తప్పి ఉత్తరాది వైపు ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి సారించారని, అందుకే ఆయనను ఓడించి పాలమూరు జిల్లాలో ఒక్క సీటు కూడా రాకుండా చేయగలిగామని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాట్లు పాలమూరు జిల్లా ది కీలకపాత్ర అయినప్పటికీ ఇప్పటిదాకా ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ చూపకపోవడం దారుణమని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పునరుద్ధరించడమే లక్ష్యంగా తమ వేదిక పనిచేస్తుందని వెల్లడించారు. ఒకవేళ ప్రభుత్వం మాట తప్పితే తెలంగాణ ఉద్యమాన్ని ఎలా ఉధృతం చేశామో, ఈ ఉద్యమాన్ని కూడా అదే స్థాయిలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా దీనిని దృష్టిలో పెట్టుకొని పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఉద్యమ వేదిక నాయకులు టీజీ శ్రీనివాస్,వి. రామారావు, సుధాకర్ రెడ్డి, హనీఫ్, తిమ్మప్ప, ఖలీల్, సాయిబాబా, చేన్నకిష్టన్న, మందారం నరసింహులు, రామచందర్, గొర్ల రాము, ఆకాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అడ్వకేట్ కు అరుదైన గౌరవం

- న్యాయ సేవకు వరించిన గౌరవం
- మాదాసి మాదారి కురువ అడ్వకేట్ శ్రీనివాసులకు అవార్డు

**జయభేరి, షాద్ నగర్, ఏప్రిల్ 15 :**




డా.బాబా సాహెబ్ అంబేత్కర్ 135వ జయంతి ఉత్సవాలలో బాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీదర్ సార్ పర్యవేక్షణలో ఉత్సవాల కమిటి వైస్ చేర్మెన్ బైరి వెంకటేశం చేతుల మీదుగా తెలంగాన మదాసి మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రినెం. 423/2021 రాష్ట్ర కోషాదికారి చీకుర్తి శ్రీనివాసులుకు అరుదైన గౌరవంగల అవార్డు లభించింది.

ఈ సందర్భంగా మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ...ఎల్లప్పుడు దలితులకోసం మదాసి కురువ ఉధ్యమ నాయకునిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమించిన నాయకుడు అధ్వకేట్ శ్రీనివాసులుకు అరుదైన అవార్డు దక్కడంతో షాద్ నగర్ మదాసి కురువ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవృత్తితోపాటు సమాజ సేవలో మాదాసి కురువల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన న్యాయ పోరాట యోధుడు శ్రీనివాస్ అని అన్నారు. పదిమంది మంచి కోసం పోరాడే నేతకు అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అవార్డు అందడం ఎంతో ఆనందకరమని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేసి వృత్తికి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు.

# బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం

- పెద్దముప్పారం సర్పంచ్ భరత్ బాబు

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్15 :**





మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో బుధవారం రోజున బాలవికాస ఆధ్వర్యంలో దాతలు మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు సహాయంతో జలదానం ఏర్పాటు చేయడమైనది గ్రామ సర్పంచ్ భరత్ బాబు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుటకు జలదానం ఎంతో ఉపయోగపడుతుందని మెయిన్ సెంటర్ అయినటువంటి అంబేద్కర్ ఆటో స్టాండ్ వద్ద ఎంతో మంది వస్తూ ఉండేటువంటి కూడలిలో మన గ్రామం తరపున ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగినది అన్ని దానాలలో కన్నా నీళ్ల దానం ఎంత గొప్పదని అన్నారు బాల వికాస చేసేటి పలు కార్యక్రమాలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడుతున్నాయని బాలవికాస తరపున 200 గ్రామాలలో 200 చలివేంద్రాలను దాతల సహాయం ఏర్పాటు ఎంతో గొప్పదని బాలవికాస వ్యవస్థాపకులు బాల తెరిస్సా జింగ్రాస్ కి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో విలేజ్ లీడర్ నాగలక్ష్మి లీడర్స్ శిల్పా పద్మ భవాని వెంకటమ్మ రాణి భద్రమ్మ లక్ష్మి శోభ ఝాన్సీ సాగర్ సంజీవ వెంకన్న ముత్తయ్య సత్తయ్య బాలవికాస ప్రతినిధులు కందునూరి సుకన్య మార్గం శోభారాణి చిలకామారి యాకలక్ష్మీ వార్డ్ మెంబర్స్ లీడర్స్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- 3 గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**జయభేరి, దేవరకద్ర :**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే అదే మండలంలోని పర్దిపూర్, పల్లమర్రి గ్రామాలలో కూడా పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే పరిధిపూర్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 కెవికు సంబంధించిన 8 ట్రాన్స్ ఫార్మర్ లను మరియు ప్రభుత్వ పాఠశాలలో మక్తల్ వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన స్కూల్ షెడ్డును కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ప్రభుత్వం సన్నారకం ధాన్యానికి రూ. 2389 రూపాయలుగా, బి గ్రేడ్ ధాన్యాన్ని రూ.2350 మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు.మద్దతు ధరతో పాటు కింటాల్ కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యం విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆయా గ్రామాల రైతులు సంబంధించిన అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతల భేటీ

**జయభేరి, అమరావతి :**

బుధవారం నాడు సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతల భేటీ జరిగింది. ఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమావేశం అయ్యారు.

పార్లమెంటులో ప్రవేశపెడుతోన్న నారీ శక్తి వందన్ చట్ట సవరణ బిల్లుపై సమావేశంలో చర్చ జరిగింది. బిల్లు ఆమోదం పొందాక చేపట్టాల్సిన నారీ శక్తి విజయోత్సవాలు, కార్యాచరణపై ఎన్డీఏ పక్ష నేతల సమాలోచనలు జరిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వాలని కోరుతూ రాష్ట్రంలోని వివిధ పార్టీల అధ్యక్షులకు, ఎంపీలకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలు రాసారు.



## ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్, భాషా దినోత్సవం

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 15 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్, భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మనదేశంలోని హర్యానా రాష్ట్రానికి చెందిన కళలు, ఆచారాలు, సంస్కృతులు, పండుగలు, వేషభాషలు, నృత్యాలు గురించి విద్యార్థులకు అవగాహన పరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మనదేశంలో ఎన్నో రకాల వేషభాషలు, నృత్యాలు, కళలు, సాంప్రదాయాలు ఉన్నాయని, మన కళలు, సాంప్రదాయాలు కాపాడుకుంటేనే దేశం లోని ఇతర రాష్ట్రాలలో గల సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకుంటూ, గౌరవించుకుంటూ భిన్నత్వం లో ఏకత్వం ను కాపాడుకొని దేశ సమైక్యతకు అందరూ కృషి చేయాలని తెలిపారు. భాషా దినోత్సవం కార్యక్రమంలో బాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బాషల ప్రాధాన్యత లను తెలిపే చార్ట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు నృత్యాలు, సాహిత్య కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, శ్రీ రాంభట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, భూక్య గోవింద్, నారి అనూష పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డెలినియేటర్ల ఏర్పాటు



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 15 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని ఎన్ హెచ్ 161 ఏఏ రోడ్డుపై ఉన్న కల్వర్టిల్లపై ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై తగ్గియోద్దీన్ డెలినియేటర్లను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి భద్రత మెరుగుపరచడానికి ఆ ప్రదేశంలో నాలుగు డెలినియేటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీలైనంత త్వరగా బ్లింకర్లు, హెచ్చరిక బోర్డులు, ఏర్పాటు చేయడం జరుగుతుందని, రోడ్డు మార్కింగ్లను తెల్ల రంగు వేయడం కోసం కాంట్రాక్టర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అత్యవసర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

- జాతీయ రోడ్డు భద్రతా దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తఖియోద్దీన్

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 15 :**




తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో అరైవ్ఆలైవ్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల రహదారి భద్రత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ తఖియోద్దీన్ మాట్లాడుతూ పిల్లలు స్కూల్ బస్సుల్లో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కదులుతున్న బస్సు నుండి ఎప్పుడు దిగడానికి ప్రయత్నించవద్దని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు సూచించారు. ముగ్గురు వ్యక్తులు బైక్ పైన ప్రయాణించకూడదని విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్

- మంత్రి అనిత హర్షం

**జయభేరి, అమరావతి :**



తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియామకం పట్ల రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల లోకేష్ కి ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ, కార్యకర్త పట్ల ఆయనకు ఉన్న అంకిత భావమే ఇంత పెద్ద పదవి తెచ్చిపెట్టిందని అభినందించారు. కార్యకర్త తరువాతే నాయకుడు అనే బలంగా చెప్పే వ్యక్తి నారా లోకేష్ అని.. పార్టీ కార్యాలయాన్ని సొంత ఇంటితో సమానంగా చూసుకుంటారని గుర్తు చేశారు. కార్యకర్తలకు అండగా నిలబడి ప్రతీ కష్టంలో వారికి తోడుగా వారి వెంట నిలిచే వ్యక్తికి ఇలాంటి పదవి రావడం ఆయన కృషికి తగిన గుర్తింపు అని కొనియాడారు. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో యువత, మహిళలకు తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇచ్చి న్యూ ఎపిసోడ్ కు తెరలేపిందని పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్ ఛార్జ్ ను పొలిట్ బ్యూరో సభ్యుడుగా కూచోబెడతామని అనడమే కాదు.. నేడు చేసి చూపించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని వివరించారు. కార్యకర్తల సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే నారా లోకేష్ ఇలాంటి మరిన్ని పదవులు చేపట్టాలని మన స్పూర్తిగా కోరుకుంటున్నట్లు అనిత పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ఆడియో సందేశం విడుదల చేశారు.



## నేడు మూడు చింతలపల్లి మున్సిపల్ సభ

- అధికారులు, ప్రజలు సకాలంలో హాజరు కావాలన్న కమిషనర్ పవన్ కుమార్

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 15:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ముడిచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ సభ నిర్వహించనున్నట్లు కమిషనర్ పవన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ జాం రవి హాజరుకానున్నారని వెల్లడించారు. ముఖ్యంగా ఈ సభలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేయడంతో పాటు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు పురోగతిపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. సభకు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచుడు అని ఎన్టీఆర్ చెప్పారు



**జయభేరి, తిరుపతి :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా చీఫ్ పూడి శ్రీవారి అరెస్ట్ ను టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ పిఆర్ఓ పూడి శ్రీహరి అక్రమంగా అరెస్టు చేసి కుప్పం తీసుకెళ్తున్నారు. .సాక్ష్యత్తు ఛీఫ్ పిఆర్ఓ అరెస్టు చేసామని చంకలు గుద్దుకొంటున్నారు చంద్రబాబు. చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచుడు అని ఎన్టీఆర్ చెప్పారు ...దగ్గుబాటి కూడా తన పుస్తకంలో చంద్రబాబు బాబు గురించి నీచంగా రాసారు ...చంద్రబాబు వాడుకోని వదిలేసే వ్యక్తి, వెన్నుపోటు దారుడని అన్నారు. నాదెండ్ల భాస్కర్ కూడా చంద్రబాబు రైల్వే స్టేషను లో జోబులు కొట్టేవాడని చెప్పారుపింగళి దశరధ రామ్ హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉంది ...చంద్రబాబు జీవితం అంత నేరాలు గోరాలే అని అయన అన్నారు. ...పూడి శ్రీహారి అరెస్ట్ ప్రజాస్వామ్య విలువలకు తీలోదకాలు ఇవ్వడమే. .1974 డిసెంబరు 8 తేది బెనిపిట్ షో వేసాము ...బెనిఫిట్ షో టికెట్ కొనమని చంద్రబాబు ని అడగాము. రెండు రూపాయలు తన ఫ్రెండ్ జోబులో డబ్బులు దొంగతనం చేసి ఇచ్చారు దానికి నేనేసాక్షి. చంద్రగిరి ఇంచార్జ్ గా చంద్రబాబు ను పెడితే పెట్రోల్ అమ్ముకున్న వ్యక్తి చంద్రబాబు. నారామల్లి శివప్రసాద్, చంద్రబాబు క్లాస్ మెట్స్ ..ఓ నాటకంలో హీరో వేసం కోసం చనిక్కాయలు దొంగలించి టీచర్ లంచంగా ఇచ్చి హీరోవేసం కొట్టేసాడు చంద్రబాబు. అక్రమంగా అరెస్టలుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తి లేదు... చంద్రబాబు మాకు వ్యక్తిగత కక్ష్యాలు లేదు. వారు తీసుకొనే నిర్ణయాలు వల్ల ప్రజలు ఇబ్బందు పడుతున్నారు. వాటిపైనే మా పోరాటమని అన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- దేవరకద్ర ఎస్ ఐ నాగన్న

జయభేరి, దేవరకద్ర :

ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎస్ ఐ బి. నాగన్న పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో బుధవారం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ బి.నాగన్న ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున మానవహారం ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనం పై ప్రయానించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తామని, రోడ్ల పై అధిక వేగం తో, మద్యం సేవించి వాహనం నడపమని అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగన్న మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు





పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం సేవించి వాహానాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, మద్యం సేవించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావొద్దన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దన్నారు. క్రమశిక్షణ తో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు, యువకులు, ఎస్ ఐ నాగన్న ను పెద్ద ఎత్తున సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మి ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, పెద్ద మోని ఆంజనేయులు, బోయ రాములు, నాగరాజు, మన్యం, బాలయ్య, రాజు గౌడ్, మన్యం కొండ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. రాజశేఖర్, పోలీస్ కానిస్టేబుళ్ళు పి. శ్రీనివాసులు, యం. నాను నాయక్, వి. లక్ష్మణ్, ఉపాధ్యాయులు దోమ శంకర్, చంద్ర శేఖర్, మదన్, విజయ లక్ష్మి, సుజాత, వెంకట్రాములు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా గ్రూప్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- కౌకుంట్లలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

జయభేరి, దేవరకద్ర :

రైతుల పండించిన ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేసి వారికి లాభం చేకూర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక మరియు అప్పంపల్లి పిఎస్ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విదేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి నేరుగా లాభం చేకూరేలా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధకౌకుంట్ల మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు, సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమం

- విద్యార్థులతో మానవహారం, రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ, అవగాహన
- జిల్లా ఎస్పీ డి.జానికి



జయభేరి, మహబూబ్ నగర్ :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మహబూబ్నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల, పోలీస్ లైన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, విద్యార్థులతో కలిసి మానవహారం (Human Chain) ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అధిక వేగం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే చిన్న వయస్సు నుండే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, వారు బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న రోడ్డు భద్రత నియమాలను తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా తెలియజేసి, వారితో చర్చించి, తూచా తప్పకుండా పాటించేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఫార్మసిటీ అనధికార చెరువు నిర్మాణంపై తక్షణ చర్యలు చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్

జయభేరి, పరవాడ:



విశాఖ ఫార్మా సిటీ వద్ద ఏలేరు కాలవను ఆనుకొని అనధికార చెరువు నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ (రాంకీ) యాజమాన్యం చేస్తున్న బరితెగింపు చర్యలను తీవ్రంగా ఖండించారు. అక్రమంగా నిర్మాణం చేస్తున్న చెరువును ఆయన గనిశెట్టి సత్యనారాయణతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం బరితెగింపు చర్యలకు దిగిందని అన్నారు. ఫార్మా సిటీలో అక్రమంగా నిర్మిస్తున్న చెరువును సిపిఎం బృందం, సిఐటియు నాయకులు పర్యటించి ఇది అత్యంత ప్రమాదకరంగా నిర్మిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనధికారికంగా గ్రీన్ బెల్ట్ ను తొలగించి, ఫార్మా వ్యర్థ జలాల పాండ్లు నిర్మిస్తున్న ప్రభుత్వ అధికారులు సక్రమమైన పర్యవేక్షణ లేదని అన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి ఆ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని ఇది అత్యంత ఆందోళనకర అన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న పాండ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న ఏలేరు కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి నీరు కాలుష్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనివలన విశాఖ నగర ప్రజలకు స్టీల్ ప్లాంట్ వారికి మంచినీటి సమస్య ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ప్రజల తీవ్రమైన జబ్బులు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. తాడి గ్రామానికి సమీపంలో ఈ నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. రహదారి పక్కనే బహిరంగంగా గ్రీన్ బెల్టు ఏరియాలో, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఎందుకు ఆపడం లేదో అధికారుల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న చెరువును వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని కోటేశ్వరరావు, గని శెట్టి డిమాండ్ చేశారు. అనధికార నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి బాధ్యులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ సంస్థలో ఆర్టికల్ 23 ఉల్లంఘనలు కొనసాగుతున్నాయి

- రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ జి సంతోష్ కుమార్

జయభేరి, విశాఖపట్నం:

మూడు దశాబ్దాలుగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని ఏఈసీఈఏ జి 3045 రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 (వెట్టి చాకిరీ నిషేధం) అమల్లో ఉన్నప్పటికీ, విద్యుత్ సంస్థల్లో మాత్రం వెట్టి చాకిరీ తరహా పరిస్థితులు కొనసాగుతున్నాయని విమర్శించింది. 60 అడుగుల హైటెన్షన్ టవర్లపై పని చేసే కార్మికుల నుండి క్షేత్రస్థాయిలో పనిచేసే ఫీల్డ్ వర్కర్ల వరకు అందరూ నైపుణ్యం కలిగినప్పటికీ, అత్యల్ప వేతనాలతో పని చేయిస్తున్నారు. శాశ్వత స్వభావం గల పనులు చేస్తున్నప్పటికీ, కాంట్రాక్ట్ వ్యవస్థ పేరుతో కార్మికులను దోపిడీ చేస్తున్నారు. కాంట్రాక్టు లేబర్ యాక్ట్ 1970 ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో మూడో పార్టీ విధానం రద్దు అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇప్పటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరం. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి ముందు హామీలు ఇస్తూ, తరువాత కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నాయని యూనియన్ ఆరోపించింది. తుఫాన్ వంటి అత్యవసర పరిస్థితుల్లో జిల్లాలు దాటి కార్మికులను ఉపయోగించుకుని, కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం జరుగుతోంది. ప్రతి నెలా క్షేత్రస్థాయిలో ప్రమాదాలు జరుగుతూ, కార్మికులు అంగవైకల్యానికి గురవుతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. అయినప్పటికీ, బాధిత కుటుంబాలకు కనీస సహాయం లేదా కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వడంలో కూడా సంస్థలు ఆసక్తి చూపడం లేదు. పక్క రాష్ట్రం తెలంగాణలో అదే పనికి గణనీయమైన వేతనాలు అందుతున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మూడో పార్టీ విధానం రద్దు కేవలం హామీగానే మిగిలిపోయింది. నారా లోకేష్ విద్యుత్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పవన్ కళ్యాణ్ కూడా తెలంగాణ తరహాలో న్యాయం చేస్తామని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదు. విద్యుత్ ఉద్యోగుల జేఏసీ సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు కూడా పాల్గొన్నారు. మూడో పార్టీ విధానం రద్దు అంశంపై డిస్కమ్స్ సీఎండీ మరియు ట్రాన్స్‌కో జేఎండి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ మూడు నెలలు గడిచినా ఇప్పటికీ నివేదిక అమలు చేయకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. మూడు దశాబ్దాలుగా విద్యుత్ వ్యవస్థను నిలబెట్టడంలో కాంట్రాక్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయం. ఈ నేపథ్యంలో, అంబేద్కర్ జయంతి సందర్భంగా పోరాడితే పోయేదేమీ లేదు – బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో జి 3045 రాష్ట్ర కమిటీ పోరాటానికి సిద్ధమైందని ప్రకటించింది. ప్రభుత్వం తో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని కార్మికులకు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్, రాష్ట్ర నాయకులు గుణశేఖర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎం. ప్రహ్లాదయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ దివాకర్ రెడ్డి, తిరుపతి ఆపరేషన్ అధ్యక్షుడు గోదేశీ వెంకటరత్నం, ట్రెజరర్ ఏ. రాజు విశాఖ జిల్లా ప్రెసిడెంట్ జి సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి శరన్ కుమార్, జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరీ కనక రాజు, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వెంకట్రావు, శిరీష, దేక్క శీనివాసరావు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మసీద్బండ చౌరస్తాలో భారీగా గంజాయి చాక్లెట్ల పట్టివేత..

- సెక్యూరిటీ గార్డు అరెస్ట్..

జయభేరి, హైదరాబాద్ :



గచ్చిబౌలి పోలీసులు మరియు శేరిలింగంపల్లి ఎస్ఓటి (SOT) బృందం సంయుక్తంగా బీహార్కు చెందిన ప్రేమ్ ప్రకాష్ చౌదరి (43) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు..నిందితుడు స్థానిక ఎస్ఎంఆర్ వినయ్ (SMR Vinay) అపార్ట్మెంట్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి 1227 గ్రాముల గంజాయి చాక్లెట్లు మరియు 147 గ్రాముల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం తాటిపర్తి లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఈటె నాగమణి, శ్రీకాంత్ ల ఇందిర గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున కొత్త వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలి

- నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, అదనపుర్ కలెక్టర్ శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. రైతులు పండించిన వడ్లను గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక నెల పండగక్కి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం పరవాడలో కొలువుతీరిన నూకాంబిక అమ్మవారి నెల పండుగ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గొరుపూటి వెంకటరమణ, కోశాధికారి గొరుపూటి వెంకటరావు ప్రత్యేక చొరవతో ఆలయానికి పెయింటింగ్ పనులు పూర్తి చేసి, సరికొత్త శోభను చేకూర్చారు. ఈ పెయింటింగ్ పనుల కోసం ఆలయ నిధులతో పాటు స్వర్గీయ ప్రసాదరాజు (వసుధ ఫార్మా) కేసారపు శ్రీను రమేష్ లక్ష్మి దంపతుల కుమారుడు కిరణ్ ఉదారంగా విరాళం అందజేశారు. దాతల సహకారంతో పాటు ఆలయ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లుతోంది. ఆలయ అభివృద్ధి పనుల కోసం భక్తులు అందించే విరాళాల సేకరణలో పారదర్శకతను పెంచేందుకు పరవాడ శ్రీ నూకాంబిక ఆలయ వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించడమైనట్టు కమిటీ సభ్యులు తెలియజేసారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల విరాళాలు సేకరణ కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేసారు.



# అదరగొట్టిన రకుల్ ప్రీత్..

ఈ చిన్నది వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఆ తర్వాత వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసి, టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది ఈ ముద్దుగుమ్మ.
టాలీవుడ్ లో స్టార్ హీరోల అందరి సరసన నటించి మెప్పించింది. ఇక కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉండగానే ఈ బ్యూటీ బాలీవుడ్ చెక్కేసిది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది. ఆతర్వాత పెద్దగా అక్కడ కూడా అవకాశాలు అందుకోలేకపోయింది.
ఇటు తెలుగులోనూ అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్‌లో అడపాదడపా సినిమాలు, వెబ్ సీరీస్‌లు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. బాలీవుడ్ నిర్మాతను వివాహం చేసుకున్న తర్వాత ఈ చిన్నదానికి అవకాశాలు చాలా వరకు తగ్గాయి.
దీంతో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ, బిజినెస్‌లు చూస్తూ గడిపేస్తుంది. ఇక ఏమాత్రం సమయం దొరికినా సరే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ క్యూట్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి.



# ఒకరు కాదు ఇద్దరు..


అడివి శేష్ నటించిన లేటెస్ట్ సినిమా డెకాయిట్ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా కలెక్షన్ల విషయంలోనూ దూకుడు చూపిస్తోంది. ఇప్పటికే రూ. 50 కోట్లకు చేరువైన ఈ సినిమా ఓవర్సీస్ లోనూ రికార్డు వసూళ్లు రాబడుతోంది. షానీల్ డియో తెరకెక్కించిన ఈ లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. అలాగే బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ ఈ మూవీతో తెలుగు తెరకు పరిచయం అయ్యారు. ఇందులో ఆయన పవర్ ఫుల్ విలన్ రోల్ చేశారు. వీరితో పాటు ప్రకాశ్ రాజ్ ,సునీల్, అతుల్ కులకర్ణి, కామాక్షి భాస్కర్ల, జయన్ మేరీ ఖాన్ తదితరులు ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు అడివి శేష్. ఇందులో అతని నటనకు మంచి పేరు వస్తోంది. అయితే డెకాయిట్ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. డెకాయిట్ సినిమాకు హీరోగా అడివి శేష్ ఫస్ట్ ఛాయిస్ కాదట. ఈ సినిమాను అక్కినేని నాగార్జున మేనకోడలు, సుప్రియ నిర్మించిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ముందుగా డెకాయిట్ సినిమాను అడివి శేష్ కంటే ముందు అక్కినేని నాగ చైతన్యతో చేయాలని అనుకుందట.అయితే నాగ చైతన్య మాత్రం ఒప్పుకోలేదట. ఈ సినిమా నాకంటే , అడివి శేష్ చేస్తేనే బాగుంటుంది అని క్లియర్ గా చెప్పాడట. ఈ విషయాన్నీ అడివి శేష్ కి కూడా అతను ఫోన్ చేసి చెప్పాడట. అలా మొత్తానికి అడివి శేష్ హీరోగా డెకాయిట్ సినిమా పట్టాలెక్కిందట. కాగా ఆ మధ్యన నాగ చైతన్య సోదరుడు, హీరో అక్కినేని అఖిల్ కు కూడా ఈ డెకాయిట్ కథ వినిపించారని ప్రచారం జరిగింది. అయితే కొన్ని కారణాలతో అఖిల్ ఈ సినిమాను చేసేందుకు ఇంట్రెస్ట్ చూపించలేదని ప్రచారం జరిగింది. ఇందులో నిజమెంతుంతో తెలియదు కానీ.. ప్రస్తుతం ఈ వార్తలు నెట్టింట బాగా వైరలవుతున్నాయి.

# లోతైన మనోవిశ్లేషణ టాక్సిక్



'ఈ ప్రపంచంలో ప్రతీ వంద కిలోమీటర్లకు భాష, సంస్కృతి, సంప్రదాయాలు వేరుగా ఉంటాయి. అయితే 'టాక్సిక్' కథాంశం మాత్రం అందరికి కనెక్ట్ అవుతుంది. లోతైన మనోవిశ్లేషణతో మనల్ని మనం తెరపై చూసుకున్న అనుభూతినిస్తుంది' అన్నారు చిత్ర కథానాయకుడు యశ్. ఆయన తాజా చిత్రం 'టాక్సిక్' జూన్ 4న ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. లాస్ వెగాస్‌లో నిర్వహించిన సినిమాకాన్ 2026 కార్యక్రమంలో హీరో యశ్ సందడి చేశారు. 'టాక్సిక్' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "టాక్సిక్' కథలో చాలా లేయర్స్ ఉంటాయి. పైకి చూస్తుంటే ఇదొక రెగ్యులర్ యాక్షన్, గ్యాంగ్‌స్టర్ మూవీలా అనిపిస్తుంది. కానీ లోతైన మనోవిశ్లేషణతో మానవ సంబంధాలను నిర్వచిస్తుంది. ఓ డార్క్ క్యారెక్టర్‌ను చాలా గొప్పగా చూపించారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ గ్యాంగ్‌స్టర్ చిత్రాలకు చిరునామాలా తీర్చిదిద్దారు. ఆడియన్స్ సైకాలజీ మీద ఈ సినిమా చాలా ప్రభావం చూపిస్తుంది' అని యశ్ తెలిపారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్, తారా సుతారియా తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

# ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. రామ్ చరణ్ పెద్ది విడుదల వాయిదా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం మెగా అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో రాబోతున్న ఈ చిత్రంపై రోజు రోజుకీ హైప్ పెరుగుతుంది. ఇందులో చరణ్ పూర్తిగా రగ్గడ్ మాస్ లుక్ లో కనిపించనున్నారు. అలాగే ఈ సినిమాలో భారీ యాక్షన్ సీక్వెల్స్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ఇటీవల విడుదలైన చరణ్ ఫస్ట్ గ్లింప్స్ చూస్తే సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో అర్థమవుతుంది. ఇక ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఆ స్టార్ హీరోకు అక్కగా అడిగారు.. చేయనని తేల్చి చెప్పా.. అసలు విషయం చెప్పిన ఆమని
కాగా పెద్ది రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కు ఊహించని షాక్ తగిలింది, పెద్ది సినిమా మరోసారి వాయిదా పడింది. ఈ విషయాన్ని మేకర్స్ స్వయంగా అనౌన్స్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగి ఉంటే రామ్ చరణ్ పుట్టిన రోజైన మార్చి 27నే ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. అయితే అనూహ్యంగా ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. ఇప్పుడు అది కూడా మారిపోయింది. సినిమా విడుదల ఆలస్యం అవుతుందంటూ మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ బ్యాలెన్స్ ఉండటంతో సినిమా విడుదల ఆలస్యం అవుతుందని తెలిపారు చిత్ర యూనిట్. పెద్ది సినిమాను జూన్ లో విడుదల చేస్తాం అని తెలిపారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం అని తెలిపారు మూవీ టీమ్. దాంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ పడుతున్నారు.

# బుల్లితెర రాములమ్మ క్రేజ్..



ఈటీవీ ప్రోగ్రాం పటాస్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది శ్రీముఖి. అంతకు ముందు జులాయి, నేను శైలజ వంటి సినిమాల్లో హీరో, హీరోయిన్లకు అక్కగా, చెల్లిగా నటించిన ఈ ముద్దుగుమ్మ బుల్లితెర ప్రోగ్రామ్స్ తోనే బాగా పాపులర్ అయ్యింది. ఓ వైపు గ్లామర్ తో ఆకట్టుకుంటూనే మరోవైపు సందర్భానికి తగ్గట్టుగా గలగలా మాట్లాడడం, కామెడీ పంచులు వేయడం ఈ ముద్దుగుమ్మ స్పెషల్ ట్యాలెంట్. అందుకే బిగ్ బాస్ వంటి రియాలిటీ షోలోనూ ఈ అందాల తార సత్తా చాటింది. రన్నరప్ గా నిలిచి తన క్రేజ్ ను అమాంతం పెంచుకుంది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత టెలివిజన్ ప్రోగ్రామ్స్ మాత్రమే కాకుండా, సినిమా ఆడియో ఫంక్షన్లు, ప్రీరిలీజ్ ఈవెంట్లు, ప్రైవేట్ ఓపెనింగ్స్ తో బాగా బిజీ బిజీగా మారిపోయింది శ్రీముఖి. అదే సమయంలో క్రేజీ అంకుల్స్, మ్యాస్ట్రో, భోళాశంకర్ తదితర సినిమాల్లోనూ నటించి మెప్పించిందీ అందాల తార. మొత్తానికి ఇప్పుడు బుల్లితెరపైనా, అప్పుడప్పుడు వెండితెరపైనా మెరుస్తూ మస్త్ బిజీగా ఉంటోందీ అందాల తార. ఇదే క్రమంలో తన క్రేజ్, పాపులారిటీకి తగ్గట్టుగానే రెమ్యునరేషన్‌ను తీసుకుంటోంది. ప్రస్తుతం ఒక్క షో, ఈవెంట్ కోసం శ్రీముఖి దాదాపు రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లేదా ఫంక్షన్ హోస్ట్ చేయాలంటే ఆమె కనీసం రూ. 1.5 లక్షల నుండి రూ. 2.5 లక్షల మధ్య పారితోషికం తీసుకుంటుందని సమాచారం. ప్రస్తుతం ఈటీవీ, స్టార్ మా వంటి ఛానెళ్లలోని పలు ప్రోగ్రామ్స్ కు హోస్ట్ గా వ్యవహరిస్తోంది శ్రీముఖి. అలాగే నెలకు కనీసం 3 నుంచి 4 సినిమా ఈవెంట్లను కూడా హోస్ట్ చేస్తోంది. ఈ లెక్కన శ్రీముఖి నెలవారీ ఆదాయం సుమారు రూ. 20 లక్షల నుండి రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్, పాపులారిటీ దృష్ట్యా నిర్మాతలు కూడా ఆమె అడిగింది ఇచ్చేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**